మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శుక్రవారం | 30 | జూన్ | 2023 | పేజీలు : 5

# గ్రూప్4పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలి

## జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, జూన్ 29 (మనం ప్రతినిధి): జులై-1న ఉదయం 10గంటల నుండి 12.30గంటల వరకు, మధ్యాహ్నం 2.30నుంచి 5గంటల వరకు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో, ముందస్తుగా పరీక్షా సెంటర్లకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుండి 9.45వరకు, మధ్యాహ్నం 1గంట నుంచి 2.15గంటల వరకు పరీక్షా సెంటర్‌లోనికి అనుమతి ఉంటుందని, సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితులలో అనుమతి ఉండదని, అభ్యర్థులు సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. అభ్యర్థులు తమ వెంట ఎటువంటి ఎల క్ట్రానిక్ పరికరాలు తీసుకొని రావద్దని, ఒరిజినల్ హాల్ టికెట్‌తో పాటు ఒరిజినల్ వ్యాలిడిలి ఫోటో ఐ.డి గుర్తింపు కార్డు తీసుకొని రావాలని సూచించారు. జిల్లాలో 43 పరీక్షా కేంద్రాలలో 17వేల 927 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి వేళ్లే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్, వెంట తీసుకొని రావద్దని అభ్యర్థులకు తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్‌పై ఫోటో, సంతకం చెక్ చేసుకోవాలని, హాల్ టికెట్‌పై ఫోటో సరిగ్గాలేని పక్షంలో గెజిటెడ్ అధికారి ధృవీకరించిన 3పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని రావాలని లేని పక్షంలో పరీక్షకు హాజరు కాలేరని జిల్లా కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఓ.ఎం.ఆర్.షీట్‌పై సూచనలు చదవాలని, హాల్ టికెట్ నెంబర్, ప్రశ్నాపత్రం నెంబర్ సరిగ్గా నమోదు చేయాలని, ప్రశ్న పత్రంలో 150ప్రశ్నలను సరి చూసుకోవాలని, 150ప్రశ్నలు లేకపోతే వెంటనే ఇన్విజిలేటర్ కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా హాల్ లో ప్రతి అరగంటకు ఒకసారి బెల్ మ్రోగుతుందని, చివరి 5నిమిషాలను సూచిస్తూ వార్నింగ్ బెల్ మోగుతుందని, దీనికి అనుగుణంగా అభ్యర్థులు పరీక్ష రాయాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు పరీక్ష ముగిసిన తరువాత అభ్యర్థులు ఓఎంఆర్ షీట్ అప్పజెప్పిన తర్వాత ఎడమచేతి బొటనవేలు థంబ్ ఇంప్రెషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆప్రకటన లో తెలిపారు.

# సిఎం పర్యటనకు ప్రతి అధికారి అందుబాటులో ఉండాలి

## కలెక్టర్ హేమంత్ సహదేవరావు



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 29 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రతి అధికారి అందుబా టులో ఉండాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ స హదేవరావు ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ లో అన్ని శాఖల అధికారులతో సిఎం పర్యటనకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో కేటాయించిన అన్ని శాఖల అధికారులు 9:45 గంటల వరకు కలెక్టర్ కార్యాలయం వరకు రావాలని తెలిపారు. ప్రతి అధికారి తమకు కేటా యించిన గదుల్లో ఉండాలని విధిగా పాస్ కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్య టన నేపథ్యంలో భద్రత కట్టుదిట్టంగా ఉండడం తో అధికారులు ఇచ్చిన సమయానికి ముందుగా ఆయా స్థలాల చేరుకోవాలని సూచించారు. అధికారులకు భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, ఆర్టీవో రాజేశ్వర్, జిల్లాలోని అన్ని శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం

## రాష్ట్రంలో రెండో గొప్ప నగరంగా కరీంనగర్: మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, జూన్ 29 (మనం న్యూస్): కరీంనగర్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే ధ్యేయంగా కొనసాగుతున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. కరీంనగర్‌ను సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది, రాష్ట్రంలోనే రెండో గొప్ప నగరంగా తయారుచేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గురువారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ సీఎంగా ప్రమాణం స్వీకారం చేసిన తర్వాత కరీంనగర్‌లోని తొలిసారి పర్యటించారని, జీవో నెంబర్ 4 తో నగర రూపురేఖలను మార్చారని గుర్తు చేశారు. కరీంనగర్ ను ఆనుకొని ఉన్న 24 టీఎంసీల మానేరు జలాశయాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలనే ఆలోచన గత పాలకులకు రాలేదన్నారు. మానేరు నది తీరాన్ని పర్యాటకగా కేంద్రంగా మార్చుతామని సీఎం కేసీఆర్ పేర్కొంటే, ఎంతోమంది వ్యంగ్యంగా నవ్వారని, కానీ ఇప్పుడు జరిగిన అభివృద్ధిని చూసి నాడు నవ్విన నోరులే ప్రశంసిస్తున్నాయన్నారు. ఎవరో కితాబిస్తారని తాము పనిచేయడం లేదని, తమను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్నామని గంగుల స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మానేరు రివర్ ఫ్రంట్ కు సరికొత్త సొబగులు అద్దాలని తాము సింగపూర్, సియోల్, ఒస్లొలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో తనతోపాటు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ కలెక్టర్ కర్ణణ్, రజత్ కుమార్, పర్యాటకశాఖ ఎండి మనోహర్ రావులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి బయలుదేరే ప్రత్యేక బృందం సింగపూర్ తో పాటు సౌత్ కొరియా ఓస్లోలో పర్యటించనున్నట్లు గంగుల వివరించారు. అక్కడి లేటెస్ట్ రివర్ ఫ్రంట్ లను అధ్యయనం చేసి అంతకంటే అడ్వాన్స్డ్ గా ఉండేలా మానేరు రివర్ ఫ్రంట్ తీర్చిదిద్దాలనే లక్ష్యంగా విదేశీ పర్యటనకు వెళుతున్నట్లు తెలిపారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు

2లో



# అన్యాక్రాంతమైన భూములను తిరిగి ఆలయానికి అప్పగించాలి

## 750 ఎకరాల ఆలయభూములు అన్యాక్రాంతం

## గ్రామాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలి

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్

పెద్దపల్లి, జూన్ 29 (మనం ప్రతినిధి): అన్యాక్రాంతమైన శ్రీరంగనాయక స్వామి ఆలయ భూములను ఆలయానికి అప్పగించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ అన్నారు. గురువారం తొలి ఏకాదశిని పురస్కరించుకొని మండలంలోని దర్మాబాద్, ముత్తారం గ్రామంలోని శ్రీరంగనాయకుల స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర గలిగిన రంగనాయకస్వామి ఆలయంలో దూప దీప నైవేద్యాలు లేక పోవడం దురదష్టకరం...అని అన్నారు. దర్మాబాద్, ముత్తారం గ్రామంలోఉన్న రంగనాయకుల స్వామి ఆలయానికి ప్రాచీనమైన చరిత్ర ఉందని, తెలంగాణ రాష్ట్రమంతా ఆస్తులు ఉన్న ఆలయాలలో రంగనాయకస్వామి ఆలయమని, సుమారుగా ఈ ఆలయానికి సంబంధించిన 750 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఆరోపించారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్నటువంటి రంగనాయకుల ఆలయానికి వేలకోట్ల ఆస్తులు ఉన్నాయని, ఈఆలయాన్ని నూతనంగా నిర్మిస్తే అన్యాక్రాంతమైన భూములు ప్రభుత్వం తిరిగి సేకరిస్తే మొదటగా స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి భూములను ఆక్రమించారని, అలాగే భూములను ఆక్రమంగా ఆక్రమించికున్న ఇతర నాయకులకు అన్యాయం జరుతుందని ఈరాష్ట్ర ప్రభుత్వం శ్రీరంగనాయకుల స్వామి ఆలయాన్ని ఎలాంటి డెవలప్మెంట్ చేయడం లేదని విమర్శించారు. తక్షణమేరాష్ట్ర ప్రభుత్వం మేల్కోని వందల సంవత్సరాల చరిత్ర ఉన్న ఈఆలయాన్ని పునర్‌నిర్మాణం చేసి ఈగ్రామాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆక్రమించుకున్న శ్రీరంగనాయకుల భూములను, అలాగే ఇతర నాయకుల నుండి పంట కౌలు వసూలు చేసి ఆలయ ఆస్తులను, భూములను కాపాడాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ డిమాండ్ చేశారు. అంతకుముందు శ్రీరంగ నాయకుల స్వామివారిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మహాజన్ సంపర్కం అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయంలోని ప్రధాన అర్చకులకు 9ఏళ్ల అభివృద్ధి పథకాల పుస్తకాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు శిలారపు పర్వతాలు, దాడి సంతోష్, తంగెడ రాజేశ్వర్‌రావు,మేకల శ్రీనివాస్,రాజం మహంతకృష్ణ, పోల్సాని సంపత్‌రావు, బెజ్జంకి దిలీప్‌కుమార్,శివంగారి సతీష్, ఎర్రోళ్ల శ్రీకాంత్,పెంజార్ల రాకేష్, వేణు,రాజు, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



## ఎటిపిటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం

కరీంనగర్, జూన్ 29 (మనం న్యూస్): తెలంగాణ ఏసీవ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటి సమావేశం స్థానిక సవరన్ స్ట్రీట్ పాఠశాలలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి గడువు ఈ నెల 30వ తేదీతో ముగుస్తున్నందున, ప్రభుత్వం రెండవ పిఆర్‌సి కమిషన్ ను ఏర్పాటు చేసి, పెరిగిన ధరల కనుగుణంగా 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయక పోవడంతో, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా పోతోందని, ఇప్పటికైనా వెంటనే ఖాళీలను భర్తీ చేస్తూ, ప్రమోషన్లు, బదిలీలను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొలుగూరి కిషన్ రావు, సీనియర్ నాయకులు రాజమల్లు, జిల్లా ఉపాధ్యక్షులు వి. బాలయ్య, ఎన్.బాలయ్య, జానకీదేవి, జిల్లా కార్యదర్శులు నాగుల శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పై నుండి పడి గీతకార్మికుడికి తీవ్ర గాయాలు




ముత్తారం,జూన్ 29 మనం న్యూస్ : మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బోనగాని శంకరయ్య వృత్తి రీత్యా తాటిచెట్లు ఎక్కి కల్లుగిస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ అదుపుతప్పి క్రిందపడిపోయాడు.ఆపస్మారక స్థితిలో పడిపోయి ఉన్న అతన్ని స్థానికులు గమనించి ముత్తారం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ హాస్పిటల్ కు తరలించినట్లు శంకరయ్య కుటుంబ సభ్యులు తెలిపారు.వెన్ను బొక్క విరిగి కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు అయ్యాయని నిరుపేద కుటుంబానికి చెందిన శంకరయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్థులు గౌడ కులస్థులు శంకరయ్య కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# జర్నలిస్ట్ అంటే కలం పెట్టిన సైనికుడు

### జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్

### - కలం శ్రీ న్యూసఖ్ డిజిటల్ పత్రికను ఆవిష్కరించిన బొద్దుల

సుల్తానాబాద్,జూన్ 29 మనం న్యూస్ : జర్నలిస్టు అంటే అక్షరాలను తూటాల్లా చేసుకుని,అవినీతి లొసుగులను బయటకు లాగే వేటగాడు అని కేసీఆర్ సేవా దళం అధ్యక్షుడు,జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సుంక శ్రీధర్ స్థాపించిన కలం శ్రీ న్యూస్ డిజటల్ పేపర్,యూట్యూబ్ ఛానెల్ లోగో ఆవిష్కరణ గురువారం సుల్తానాబాద్ లోని సుంక శ్రీధర్ నివాసంలో కేసీఆర్ సేవాదళం అధ్యక్షుడు,జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ ఆవిష్కరించారు.అనంతరం బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ సుకం శ్రీధర్‌కు గత 11 సంవత్సర కాలంలో వివిధ పత్రికలలో,ఛానెల్‌లో పనిచేసిన అనుభవంతో గత ఆరునెలల క్రితం కలం శ్రీ న్యూస్ అనే వెబ్‌సైట్ పత్రిక ప్రారంభించిన అతి తక్కువ సమయంలో గూగుల్ సంస్థ నుండి యాడ్ సెన్స్ అప్రూవల్ రావడం చాలా అభినందనీయం. ఈ క్రమంలో సుంక శ్రీధర్ మరో అడుగు ముందుకు వేసి ఈ పేపర్,డిజటల్ పేపర్,యూ ట్యూబ్ చానెల్ ను స్థాపించి దాని ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించడం నాకెంతో సంతోషంగా ఉందని,ముందు ముందు కలం శ్రీ న్యూస్ పత్రిక ద్వారా సుంక శ్రీధర్ ప్రజా సమస్యలను వెలికి తీసి ముందుకు పోవాలని కోరారు. అనంతరం సుంక శ్రీధర్ మాట్లాడుతూ 1 1సంవత్సర కాలంలో వివిధ పత్రికలలో,ఛానెల్ లో పనిచేసిన నేను మా బావ దూస మల్లిఖార్జున్ సలహా మేరకు గత ఆరు నెలల క్రితం కలం శ్రీ న్యూస్ అనే వెబ్ సైట్ పత్రిక ప్రారంభం చేయడం జరిగిందని,ప్రారంభించిన ఆరు నెలల లోపే గూగుల్ నుండి యాడ్ సెన్స్ అప్రూవల్ రావడం వలన నేడు కలం శ్రీ న్యూస్ అనే డిజిటల్ పేపర్,యూ ట్యూబ్ ఛానల్ ప్రారంభం చేయడం జరిగిందని,దీనికి సహకరించిన తోటి ప్రతిక మిత్రులకు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కలం శ్రీ న్యూస్ పత్రిక ఎడిటర్ సుంక శరణ్ చంద్ర,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిని వినోద్,మండల ప్రధాన కార్యదర్శి నూక రాందాసు,రిపోర్టర్‌లు,గోపి,పరమేశ్వర్,జూలపల్లి ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మపురిలో వెరైటీగా కెమేరా పూజలు

ధర్మపురి,జూన్ 29 మనం న్యూస్ : ఫోటో కెమేరాకు అమ్మవారి రూపంలో ప్రత్యేక అలంకరణ ఛాయాచిత్ర యంత్ర దేవతా రూపంలో పూజలందుకున్న ఫోటో కెమేరా కెమేరాకు పంచామృతాలతో అభిషేకం కెమేరా విడిభాగాల పేర్లతో ఛాయా చిత్ర యంత్ర దేవతకు ప్రత్యేక అంగపూజ,ఏకదశ నామార్చనలు లెన్స్ మోడల్ సైజ్‌ల నామాలతో ప్రత్యేక హోమం అందరిలో ఒకరిగా కాకుండా అందరిలో ప్రత్యేకంగా ఉంటారు కొందరు.ప్రపంచ కెమేరా దినోత్సవం సందర్భంగా కెమేరాకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి,కెమేరాను అమ్మవారి రూపంలో అలంకరించి కెమేరా పరిభాషలో ఛాయా చిత్రయంత్ర దేవతా అంగపూజా,అర్చన,హోమం నిర్వహించారు. కెమేరా దేవత ప్రత్యేక పూజా విధానంను నిర్వాంచి తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి ఫోటోగ్రాఫర్లు జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రంలో జాతీయ కెమేరా దినోత్సవం సందర్భంగా ధర్మపురి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫెర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటో గ్రాఫర్ల సంక్షేమార్ధం కెమేరా లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కెమేరాకు పంచామృతాలతో అభిషకం అనంతరం కెమేరాను అమ్మవారిగా అలంకరించి సాధారణ పూజలతో పాటు కెమేరా పరిభాషలో అంగపూజ,అర్చన,ధూప,దీప,నైవేద్యం,మంగళహారతి,హోమం,పూర్ణాహుతి,తీర్థ ప్రసాదాలు వితరణ ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించారు.ఈ ఛాయాచిత్ర యంత్ర దేవత పూజా విధానము ప్రత్యేకతను సంతరించుకున్నది.



## గురుద్వారా లంగర్ హౌస్ పనులను ప్రారంభించిన మంత్రి



కరీంనగర్, జూన్ 29 (మనం న్యూస్): నగరంలోని గురుద్వారా కమ్యూనిటీ భవనంలో 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన లంగర్ హౌస్ (వంట గది) నిర్మాణ పనులను మంత్రి గంగుల కమలాకర్ గురువారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుద్వారాలో గంగుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిక్ ప్రబంద్ కమిటీ సభ్యులు మంత్రిని సన్మానించి ఖడ్గాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రెడ్డవేణి మధు, నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు పుట్ట నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ప్రవీణ్ హామీతో ఆసాముల సమ్మె వాయిదా



సిరిసిల్ల టౌన్, జూన్ 29 (మనం న్యూస్): టెక్స్టైల్ కార్పొరేషన్ ఛైర్మన్ గూడూరు ప్రవీణ్ ఇచ్చిన హామీ మేరకు ఆసాముల సమ్మెను వాయిదా వేశారు. గురువారం ఆసాముల సమన్వయ కమిటీ సమావేశం భద్రావతి సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు సిరిసిల్ల రవీందర్, కార్యదర్శి చేరాల అశోక్‌లు మాట్లాడుతూ ఆసాములకు రావాల్సిన పింజర డాబీకి సంబంధించిన డబ్బులను 15 రోజుల్లోగా అందించనున్నట్లు, ఆలోగా సమ్మెను వాయిదా వేసుకోవాలని ప్రవీణ్ తెలిపిన నేపథ్యంలో సమావేశంలో చర్చించి అందరి అభిప్రాయం మేరకు సమ్మెను 15 రోజుల వరకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీని కాలయాపన చేయకుండా ఖచ్చితంగా 15 రోజుల వరకు మ్యాక్స్ సంఘం ఖాతాలో జమ చేయాలని కోరారు. లేనిపక్షంలో వచ్చే నెల 16వ తేదీ నుంచి సమ్మె ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసాముల సమన్వయ కమిటీ నాయకులు మండల రాజు, పోరండ్ల శ్రీనివాస్, గాజుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల



మెట్‌పల్లి, జూన్ 29 (మనం న్యూస్): బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం వెంకట్రావుపేట ఈద్గా వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొని ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్యాగం, సహనం, బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, డాక్టర్ సత్యనారాయణ, కౌన్సిలర్ వజ్జల బుచ్చిరెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, నాయకులు రాజశేఖర్, కొమిరెడ్డి శీను, జియా, బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిమ్ మత పెద్దలు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం




కరీంనగర్, జూన్ 29 (మనం న్యూస్): తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటి సమావేశం స్థానిక సవరన్ స్ట్రీట్ పాఠశాలలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి గడువు ఈ నెల 30వ తేదీతో ముగుస్తున్నందున, ప్రభుత్వం రెండవ పిఆర్‌సి కమిషన్ ను ఏర్పాటు చేసి, పెరిగిన ధరల కనుగుణంగా 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయక పోవడంతో, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా పోతోందని, ఇప్పటికైనా వెంటనే ఖాళీలను భర్తీ చేస్తూ, ప్రమోషన్లు, బదిలీలను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొలుగూరి కిషన్ రావు, సీనియర్ నాయకులు రాజమల్లు, జిల్లా ఉపాధ్యక్షులు వి. బాలయ్య, ఎన్.బాలయ్య, జానకీదేవి, జిల్లా కార్యదర్శులు నాగుల శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



హుజురాబాద్ రూరల్, జూన్ 29 (మనం న్యూస్): బక్రీద్ పండుగ వేడుకలను గురువారం హుజురాబాద్ పట్టణంలోని ఈద్గాలో ముస్లీంలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం కుల పెద్దలు బక్రీద్ పండుగ విశేషాలను చేయవలసిన పనులను వివరించారు. ఈ సందర్భంగా కుల పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా బుధవారం హుజురాబాద్ ఈద్గా మైదానంలో ముస్లింల ప్రార్థనల అనంతరం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ బల్మూరి వెంకట్ ముస్లింలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కొల్లూరి కిరణ్, ఎండి అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-4 అభ్యర్థుల కోసం ప్రత్యేక బస్సులు

## హుజురాబాద్ డిపో మేనేజర్ అర్పిత



హుజురాబాద్ రూరల్, జూన్ 29 (మనం న్యూస్): శనివారం జరుగనున్న గ్రూప్ - 4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ పి.అర్పిత ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్, కరీంనగర్, హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఎల్కతుర్తి లోని పరీక్షా కేంద్రాల వరకు ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 7.00 వరకు ఈ ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. బస్సుల సమాచారం కొరకు బస్ స్టేషన్ ఎంక్వైరీ నెంబర్ 94915 47320 లో సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు



రామకృష్ణాపూర్, జూన్ 29 (మనం న్యూస్): బక్రీద్ పర్వదినం సందర్భంగా రామకృష్ణాపూర్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ ఆజీజ్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతిరూపమైన బక్రీద్ పండుగను బీద,ధనిక అనే తేడా లేకుండా అందరూ భక్తిశ్రద్ధలతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలనీ అన్నారు.అనంతరం ఒకరికొకరు ఈదుల్ హజా శుభాకాంక్షలు తెలుపుకున్నారు శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ,సలీం, ఖాజాషరీఫ్,పాషా,మేరాజ్, తహర్,సాదిక్, ఆరీఫ్, గౌస్,ఖలీం, జమీర్,తాజ్, రుస్తుమ్ అలీ, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్నహస్తం సిఎం సహాయనిధి

## ఎమ్మెల్యే చందర్



గోదావరిఖని, జూన్ 29 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని పేద అనారోగ్య బాధితులకు ఆపన్నహస్తంగా సిఎం సహాయనిధి నిలుస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం ముర్తుజా అలీ హుస్సేన్ 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సీ చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి కార్పొరేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోలేని పేద వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయనిధి కింద ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. రామగుండం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి 12 కోట్ల రూపాయల విలువైన సిఎం సహాయనిధి చెక్కులను బాధితులకు అందించినట్లు తెలిపారు.

## ఘనంగా బీరన్న బోనాలు



హుజురాబాద్ రూరల్, జూన్ 29 (మనం న్యూస్): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం బీరన్న దేవునికి ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గొల్లవాడ నుండి సిర్సపల్లి క్రాస్ రోడ్డులో ఉన్న బీరన్న దేవాలయం వరకు బోనాల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక, హుజురాబాద్ యాదవ సంఘ ప్రెసిడెంట్ బద్దుల రాజ్ కుమార్ యాదవ్, కౌన్సిలర్ మక్కపల్లి కుమార్ స్వామి, కుల పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రూప్ 4 పరీక్షల కోసం పటిష్ట ఏర్పాట్లు

### సిపి సుబ్బారాయుడు



కరీంనగర్ క్రైం, జూన్ 29 (మనం న్యూస్): జులై 1వ తేదీన నిర్వహించనున్న గ్రూప్ 4 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10నుండి మధ్యాహ్నాం 12:30 గంటల వరకు తర్వాత మధ్యాహ్నాం 2:30గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ పరీక్షలకు అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి 15నిమిషాల ముందుగా చేరుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144 అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్ష జరుగుతున్న ప్రాంతాల్లో ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, సమావేశాలు నిర్వహించకూడదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్ లను పరీక్ష ముగిసేంతవరకు మూసి ఉంచాలి.

## సుపరిపాలనకు నిలువుటద్దం మోడీ ప్రభుత్వం

### బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్



కరీంనగర్, జూన్ 29 (మనం న్యూస్): దేశంలో సుపరిపాలనకు నిలువుటద్దంలా కేంద్రంలోని మోడీ ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలన కొనసాగిందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శ్రీనివాస్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కరీంనగర్ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే మైదాన ప్రాంగణంలో తొమ్మిదేళ్ల బిజెపి ప్రభుత్వ పనితీరును వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం అక్కడి వారితో బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలియజేసేలా 90909 02024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ జోన్ ఓబీసీ మోర్చా కార్యదర్శి పబ్బుల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యుడు క్రరే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



మెట్‌పల్లి, జూన్ 29 (మనం న్యూస్): మండలంలోని వెల్లుల్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను, కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు రజనీ తిరుపతి, పంచాయతీ కార్యదర్శి మెరుగు అశోక్ గౌడ్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కటకం రాకేష్, సెక్రటరీ ఇల్లెందుల శ్రీనివాస్, క్యాషియర్ ఇందూరి, కోట గంగ జీవన్ రాకేష్, కటాగిరి తిరుమల చారి, గంగాధర్, కోట విజయ్ కుమార్, ఇల్లందుల వెంకటేశ్వర్లు, బాస నరసింహారావు, బొమ్మల శంకర్, పద్మశాలి మండల అధ్యక్షుడు గూడూరు తిరుపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### కురుమ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా బోనాలు

చిగురుమామిడి, జూన్ 29 (మనం న్యూస్): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరన్న, మహంకాళి బోనాల కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి గడప నుండి బోనాలు తీసుకొని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు బాగా పండాలని గోడ్డుగోదా సల్లంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఎంపిటిసి సభ్యురాలు కొత్తూరు సంధ్యా రమేష్ బోనాల కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పిక్కల అంజయ్య, పీరిల్ల తిరుపతి, అన్న కొమురయ్య, పీరల్ల బీరయ్య, కంప అశోక్, పిక్కల శ్రీనివాస్, కొంగొండ చేరాలు, పీరల్ల రామకృష్ణ, కంప కుమార్, కంప శ్రీకాంత, పిక్కల అనిల్, కంప శ్రీనివాస్, పీరాల్ల ప్రవీణ్, కొంగోండ రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏకాదశి పర్వదిన వేడుకలు



వెల్గటూర్, జూన్ 29(మనం న్యూస్): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రాచీన పుణ్యక్షేత్రం కోటిలింగాల కోటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.ఎండపల్లి మండలం ఉండేడ గ్రామంలో తొలి ఏకాదశి ని పురస్కరించుకొని నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి వారి అర్చకులు ప్రశాంత్ శాస్త్రి అధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదాగోని లావణ్య శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా బక్రీద్ వేడుకలు

మంచిర్యాల, జూన్ 29 (మనం న్యూస్): తాండూరు మండల కేంద్రంలోని ముస్లింలు గురువారం అన్ని మసీదులలో బక్రీద్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తాండూర్ జామ మసీద్‌లో ఈదుల్ జుహా నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జామ మసీద్ ఇమామ్ అబ్దుల్ కరీం సాబ్ ఈదుల్ జుహా యొక్క ప్రాముఖ్యతను ముస్లిం సోదరులకు వివరించారు. అనంతరం భారతీయులందరూ సుఖ సంతోషాలతో మత భేదాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వంగా కలిసి ఉండాలన్నారు. అనంతరం జామా మసీద్ వద్ద మండల నాయకులు ముస్లిం సోదరులతో అలాయి బలై కలుపుతూ బక్రీద్, తొలి ఏకాదశి పండుగల శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ జడ్పీటిసి సభ్యులు బనియ, ఎంపీటీసీ సభ్యులు సిరంగి శంకర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహేందర్ రావు, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ దత్తాత్రేయ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండి.ఈసా నాయకులు ఎండి.దావూద్ తదిరతులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపం ప్రారంభం

తిమ్మాపూర్, జూన్ 29 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ లోని శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని గురువారం ఆలయ పాలకవర్గ అధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు, స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కళ్యాణ మండపానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు జగ్గారెడ్డి, మహాత్మానగర్ సర్పంచ్ జక్కని శ్రీవాణి రవీందర్, ఉపసర్పంచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ పాలకవర్గ గౌరవ అధ్యక్షులు ఎడ్ల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి ఎల్లారెడ్డి, పాలకవర్గం సభ్యులు మడుపు అనంత రెడ్డి, కేతిరెడ్డి సింగారెడ్డి, అడిచర్ల తిరుపతి, గాదె వెంకటపతి పటేల్, గూడ కమలాకర్, రామిడి మల్లారెడ్డి, కేతిరెడ్డి అంజిరెడ్డి,



నేదునూరి గంగ రాజం తదితరులు పాల్గొన్నారు.

గోరుచిక్కుడు మాలల అలంకరణలో

## శ్రీదుర్గాభవానీ అమ్మవారు



కరీంనగర్, జూన్ 29 (మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ఆషాడ మాసం శాఖాంబరీ ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని గోరుచిక్కుడు మాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు అమ్మవారికి విశేష హారతులిచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రోజు ఏకాదశి కావడంతో పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా

# తొమ్మిది ఏళ్ల మోడీ ప్రభుత్వ పాలన

**మోడీ నాయకత్వానికి సుపరిపాలనకు దేశ ప్రజల సంపూర్ణ మద్దతు**

**బిజేపి ఇంటింటి ప్రచారంలో జిల్లా అధ్యక్షుడుగంగాడి కృష్ణారెడ్డి**

వీణవంక -జూన్ 29 (మనం న్యూస్): మోడీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి దేశ ప్రజలందరూ రెండుసార్లు అవకాశం కల్పించారని, ప్రజలు భారతీయ జనతాపార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని,విశ్వాసాన్ని వమ్ము చేయకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తొమ్మిది ఏళ్లుగా విజయవంతమైన పాలన కొనసాగిస్తూ ప్రజల విశ్వాసం చూరగొన్నదని, ప్రధాని మోడీ నాయకత్వానికి సుపరిపాలనకు ప్రజలంతా సంపూర్ణ మద్దతు తెలియజేయడం హర్షనీయమని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడుగంగాడి కృష్ణారెడ్డితెలిపారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తొమ్మిది ఏళ్లలో మోడీ ప్రభుత్వం చేసినఅభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడానికి మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమం గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి బిజెపి శ్రేణులతో కలిసి గడపగడపకు వెళ్లి మోడీ ప్రభుత్వ పాలనకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశ హితం కోసం అనుక్షణం ఆలోచన చేస్తుందన్నారు. ప్రపంచంలోని అగ్రరాజ్యాల వరుసలో భారతదేశాన్ని నిలిపిన ఘనత ప్రధాని మోడికే దక్కుతుందన్నారు. దశాబ్ధాల కాలం పెండింగ్‌లో ఉన్న 370 ఆర్టికల్ త్రిబుల్‌తలాక్ ,అయోధ్య రామమందిరం, వన్‌నేషన్ వన్ రేషన్ ,డిజిటల్ ఇండియా, విదేశాంగ విధానం ,మేకిన్ ఇండియా, జాతీయరహదారులు ,ఆత్మనిర్భర్‌భారత్, స్వచ్ఛ భారత్, ఉచిత కరోన వ్యాక్సిన్, 80 కోట్ల మందికి మూడు ఏళ్లుగా ఉచిత రేషన్ ,నూతన విద్యావిధానం, ఆయూష్మాన్ భారత్ లాంటి అనేక నిర్ణయాలతో మోడీ ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న దేశాభివృద్ధి, ప్రజాసంక్షేమం దేశంలో ప్రతి ఒక్కరు గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఇంటింటికి బిజెపి కార్యక్రమం ద్వారా ప్రతి గడపడపకు వెళ్లి ప్రజలను



కలుసుకోవడం జరుగుతుందని ,ప్రతి ఒక్కరికి సమగ్రంగా మోడీ ప్రభుత్వ పనితీరును వివరించడం జరుగుతుందన్నారు. తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కావాలనే ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ నర్సింహరాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడగౌతమ్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని నరేష్, జిల్లా ఐటి సెల్ కన్వీనర్ వినోద్, పెద్ది మల్లారెడ్డి, సర్పంచ్‌లు నేరెళ్ల మహేందర్‌గౌడ్, కొల్లూరి సంధ్యబాపురావు, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మడుగూరి సమ్మిరెడ్డి, బొంగోని సదానందం, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, బిజేవైఎం జిల్లా కార్యదర్శి రాజు, కొండాల్‌రెడ్డి, రవీందర్, మారం తిరుపతిరెడ్డి, నాయకులు అల్లపురెడ్డి దేవేందర్‌రెడ్డి, దామోదర్, వెంకటేష్, మోటం శ్రీనివాస్, సంతోష్, మద్దుల ప్రశాంత్ ,రాకేష్, అశోక్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య బక్రీద్ పండుగ

వీణవంక-జూన్29 (మనం న్యూస్): మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో గురువారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లింసోదరులు ముస్తాబై దర్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అలాగే ఒకరికొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ముస్లిం మత పెద్దలు, జమమసీద్ కమిటీ అధ్యక్షు లు నసిరోద్దీన్, డా॥



కలీంమొద్దిన్, మహ్మద్‌ఖాజా ,గౌస్ ఖాన్,హమీద్,హైమద్, రజాక్, రియాజ్, పాషా, మజ్జు, యసీన్,సలీంమొద్దిన్, అలీం తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్



వీణవంక- జూన్ 29(మనం న్యూస్): త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని ముస్లిం మైనార్టీ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండి.సాహెబ్‌హుస్సేన్ అన్నారు. గురువారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లిం మైనార్టీ సోదరీసోదరీమణులు కుటుంబసమేతంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేసి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ అంటే అనేక శతాబ్దాల క్రితం హజ్రత్ ఇబ్రహీం నిద్రిస్తున్న సమయంలో కలలో అతడికి అల్లా కనిపిస్తారని, ఆ కలలో అల్లా ఇబ్రహీంను నాకు నీ కుమారుడిని భక్తిభావంతో బలి ఇవ్వమని అడుగుతారని, కలలో నుండి మేల్కొన్న ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్‌కు ఈ విషయం చెప్తాడని,అల్లాకు ఎంతో అపురూప భక్తుడైన ఇస్మాయిల్ దీనికి సిద్ధపడుతాడని, కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధపడ్డ ఇబ్రహిం భక్తిని మెచ్చి కుమారుడి బదులు ఒక మేకను బలి ఇవ్వమని ఇబ్రహీంను అల్లా ఆదేశిస్తాడని దీనికి ప్రతీకగా మహ్మద్ ప్రవక్తపై ఉన్న గౌరవంతో ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని తెలిపారు.

మనం కావలెను
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్
మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
రాజన్న సిరిసిల్ల : వేములవాడ (ఆర్.సి), వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, రుద్రంగి, చందుర్తి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట.
జగిత్యాల : జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల

మనం జనం కోసం... అక్షర యజ్ఞం... తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

## పాడి ఉదయ్‌నందన్‌రెడ్డికి ఘన సన్మానం



వీణవంక- జూన్ 29 (మనం న్యూస్): మండలంలోని ఆయా గ్రామాలలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు విరాళంగా వేలాది రూపాయలు అందజేయడమే కాకుండా ఆపదలో ఉన్నవారిని ఆర్థికంగా ఆదుకుంటూ, విద్యార్థులకు ఉపకారవేతనం అందజేస్తూ పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న యుప్‌టీవి అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డిని గురువారం మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి తో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో ఈ నెల మొదటి వారంలో నిర్వహించిన గ్రామదేవతల ప్రతిష్టాపన ఉత్సవాలకు ఉదారభావంతో 51,116 రూపాయల విరాళాన్ని ఉదయ్‌నందన్‌రెడ్డి అందజేయడం అభినందనీయమని అన్నారు. అంతేకాకుండా ఎంతో మందికి ఆర్థిక సహాయం చేస్తూ ఆదుకుంటున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దాసారపు ప్రభాకర్, శ్రీరాములపేట గ్రామ సర్పంచ్ కొల్లూరి సంధ్యాబాపురావు, దూలం అంజి, కరైనానియాదవ్, దూలం సురేష్, పల్లెర్ల కిరణ్, సమ్మయ్య, పెద్దులు, రాజేష్,గోపి తదితరులు పాల్గొన్నారు.